క్లుప్తంగా

ఉప్పాకపాడులో అన్నసంతర్పణ

ఉంగుటూరు: ఉప్పాకపాడులో పెద్దింట్లమ్మ ఆలయం వద్ద అన్న సంతర్పణ నిర్వహించారు. కార్తీకమాసం సందర్భంగా శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో బొమ్మిడి, బాదంపూడి బొమ్మిడి గ్రామాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు.

పాఠశాలలో వంట పాత్రల పంపిణీ

ఉంగుటూరు: ఉంగుటూరు-1 ప్రాథమిక పాఠశాలలో వంట పాత్రలను ఎంపీటీసీ సభ్యుడు పెనుగొండ బాలకృష్ణ, సందక రాంబాబు శనివారం పంపిణీ చేశారు. పాఠశాలల్లో వంట పాత్రలు పంపిణీ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో శ్రీనివాసరావు, జిల్లా కర్యవర్గ సభ్యురాలు మంద జయలక్ష్మి, హెచ్ఎం శిరిమామిళ్ల పెద్దిరాజు , ఎం చక్రవర్తి పాల్గొన్నారు.

ఓట్ల కోసం 721 మంది దరకాస్తు

ఉంగుటూరు: నియోజకవర్గంలో శనివారం నిర్వహించిన స్పెషల్ డ్రైవ్‌లో 721 మంది ఓటు కోసం దరకాస్తు చేసుకున్నారని అధికారులు తెలిపారు. ఓటు మార్పు కోసం 200 మంది దరకాస్తు చేసుకున్నారు. 352 మంది ఫారం 8 దరఖాస్తులు అందించారు. 214 పోలింగు కేంద్రాల్లో బీఎల్వోలు ఈ ప్రక్రియను నిర్వహించారు. ఆదివారం స్పెషల్ డ్రైవ్ కొనసాగుతుందని ఆర్డీవో ఖాదవల్లీ తెలిపారు.

రైతులు అప్రమత్తంగా ఉండాలి

గణపవరం: తుపాను, భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో సార్వా రైతులు అప్రమత్తంగా ఉండాలని, ధాన్యాన్ని సురక్షిత ప్రాంతాలకు తరలించి భద్రపరుచుకోవాలని తాడేపల్లిగూడెం డివిజన్ వ్యవసాయశాఖ ఏడీఏ పి మురళీకృష్ణ సూచించారు. శనివారం ఆయన వ్యవసాయ అధికారి యర్రంశెట్టి ప్రసాద్‌తో కలిసి మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి సార్వా రైతులకు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ మండలంలో 12 వేల ఎకరాల్లో సార్వా సాగు చేయగా, ఇప్పటి వరకూ 6వేల ఎకరాల్లో వరి కోతలు పూర్తయ్యాయన్నారు.

ఆర్వో ప్లాంట్ ప్రారంభం

గణపవరం: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పేద విద్యార్థుల అభ్యున్నతికి దాతలు ముందుకు రావడం అభినందనీయమని గణపవరం బాలుర ఉన్నత పాఠశాల హెచ్ఎం మూర్తి అన్నారు. గణపవరం మండలం వెలగపల్లికి చెందిన జూపల్లి వీరభద్రరావు, ఇందిరాదేవి దంపతులు, జూపల్లి అనిల్‌కుమార్, రాధాశ్రావణి దంపతుల సహకారంతో రూ.2లక్షల విరాళంతో ఏర్పాటు చేసిన ఆర్వో వాటర్ ప్లాంట్‌ను దాత వీరభద్రరావు ప్రారంభించారు. దాత వీరభద్రరావు మాట్లాడుతూ పేద విద్యార్థులకు స్వచ్ఛమైన మంచి నీరు అందించాలన్న లక్ష్యంతోనే పాఠశాలకు ఆర్వో ప్లాంటు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈ సందర్భంగా దాత వీరభద్రరావు దంపతులను విద్యా కమిటీ ఛైర్మన్ కృష్ణంరాజు, పాఠశాల సిబ్బంది సన్మానించారు. ఈకార్యక్రమంలో లయన్స్ జోన్ ఛైర్మన్ వెల్లంకి నరేష్, ఉపాధ్యాయులు పుప్పాల ప్రకాష్, దేవదాసు పాల్గొన్నారు.

ఉపాధి హామీ అభ్యంతరాలపై ప్రజావేదిక

పెదపాడు: సామాజిక తనిఖీలో 23 గ్రామాల్లో నిర్వహించిన సామాజిక తనిఖీలో రూ. 16,599 అవకతవకలకు పాల్పడినట్లు గుర్తించామని డ్వామా పీడీ రాము చెప్పారు. పెదపాడు మండల పరిషత్ కార్యాలయం వద్ద సామాజిక తనిఖీలో భాగంగా 16వ విడత ఎంజీఎన్ఆర్ఈజీఎస్ పథకంలో సామాజిక తనిఖీలో భాగంగా ప్రజావేదిక నిర్వహించారు. ఈకార్యక్రమంలో డ్వామా పీడీ మాట్లాడుతూ ఒక గ్రామం నుంచి మరో గ్రామానికి తరలించడంలో రూ.1,66,400 విలువైన సిమెంటుకు సంబంధించి ఆరా రావాల్సి ఉందన్నారు. పలు అంశాలపై రూ. 4,100 అపరాధ రుసుం విధించినట్లు చెప్పారు. రూ. 43,585 విలువైన కొన్ని పనులు పరిశీలించాల్సి ఉందన్నారు. మండలంలో మొక్కలు పెంపకం చేపడతామని చెప్పారు. సచివాలయ భవనాలకు రూ.2కోట్లు చెల్లించామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బత్తుల రత్నకుమారి, ఎంపీడీవో సూర్యకుమార్ పాల్గొన్నారు.

సీఎం జగన్ రైతుల పక్షపాతి



నారాయణపురంలో గ్రామస్తులకు పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే వాసుబాబు



ఎ.గోపవరంలో సచివాలయ భవనం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వాసుబాబు

- ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు
- నారాయణపురంలో గడపగడపకు మన ప్రభుత్వం

ఉంగుటూరు: రైతుల పక్షపాతి వైఎస్ జగన్మోహనరెడ్డి అని ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. శనివారం నారాయణపురంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వాసుబాబు మాట్లాడుతూ ధాన్యానికి గతంలో ఏ ప్రభుత్వంలోనూ ఇవ్వనంత ధర రైతులకు ఈ ప్రభుత్వంలో అందజేస్తున్న విషయం గ్రహించాలని అన్నారు. రైతులకు గ్రామంలో ఒక ఆఫీసు ప్రభుత్వం ఆర్‌బీకే పేరుతో నిర్మించిందని అన్నారు. సంక్షేమ పథకాలు అన్ని వర్గాల ప్రజలకు సీఎం జగన్‌మోహన్ రెడ్డి అందిస్తున్నారని అన్నారు. రాబోయే ఎన్నికలలో సీఎం జగన్‌కు మద్దతు ఇచ్చి అండగా నిలవాలని వాసుబాబు కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల పార్టీ అధ్యక్షుడు మరడ మంగరావు, ఎంపీటీసీ ఛాంబర్ అధ్యక్షుడు బండారు నాగరాజు, ఏఎంసీ మాజీ చైర్మన్ మరడ రమావతి, పంచాయతీరాజ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పుప్పాల గోపి, అడపా శ్రీనివాసరావు, జెడ్పీటీసీ కొరిపల్లి జయలక్ష్మి, ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి, జిల్లా కార్యవర్గ సభ్యురాలు మంద జయలక్ష్మి, ఈవోపీఆర్డీ షంషుద్దీన్, నాయకులు పొత్తూరి శ్రీనివాసరాజు, బళ్ల త్రిమూర్తులు, ఏపీవో పద్మావతి, గ్రామ కమిటీ అధ్యక్షుడు పైడి అరుణకుమార్, పలు గ్రామాలకు చెందిన నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. పార్టీ బ్రోచర్లను ప్రజలకు అందించారు.

సచివాలయ వ్యవస్థతో ప్రజల చెంతకే పాలన

గణపవరం: రాష్ట్ర ప్రభుత్వం దేశంలోనే ఎక్కడాలేని విధంగా ఏర్పాటు చేసిన సచివాలయ వ్యవస్థ ద్వారా పరిపాలన మొత్తం ప్రజల చెంతకు వచ్చిందని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. శనివారం గణపవరం మండలం అగ్రహార గోపవరంలో రూ.40 లక్షల వ్యయంతో నిర్మించిన సచివాలయ నూతన భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా ముందుకు సాగుతున్న ముఖ్యమంత్రికి ప్రజలంతా అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సచివాలయంలోని వివిధ బ్లాకులను ఎంపీపీ అర్ధవరం రాము, జెడ్పీటీసీ సభ్యురాలు దేవారపు సోమలక్ష్మి, సర్పంచ్ పాతంశెట్టి పద్మ, ఎంపీటీసీ సభ్యుడు సత్యనారాయణ, మాజీ సర్పంచ్ పాతంశెట్టి శ్రీను ప్రారంభించారు. గ్రామంలో రూ.5 లక్షల వ్యయంతో నిర్మించిన డ్రైనేజీని ఎమ్మెల్యే పరిశీలించారు.

యువత ఓటు నమోదు చేసుకోవాలి

పెదపాడు: అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలని, రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును వినియోగించుకుని సమసమాజ స్థాపనకు కృషి చేయాలని పెదపాడు మండల ప్రత్యేక అధికారి, డీపీఓ తూతిక శ్రీనివాస విశ్వనాథ్ తెలిపారు. జిల్లా కలెక్టరు ఆదేశాలతో మండలంలో రెండురోజులపాటు సాగే ప్రత్యేక సర్వే రివిజన్ జరగనున్న నేపథ్యంలో పెదపాడులో శనివారం ఇంటింటీ వెళ్లి ప్రజలకు ఓటు హక్కు ఉందా లేదా అని ప్రశ్నించారు. ఓటు నమోదు కోసం సమీప పోలింగ్ నమోదు కేంద్రాల వద్ద నమోదు చేసుకోవాలని సూచించారు. మండలంలోని 59 పోలింగ్ కేంద్రాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటారన్నారు. మండలంలో 56,840 మందికి ఓటు హక్కు ఉందన్నారు. జనవరి 5 తర్వాత తుది జాబితా వెలువడుతుందన్నారు. అనంతరం బూత్ లెవెల్ అధికారులు, రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖాధికారులతో సమీక్ష చేసి పలు సూచనలు చేసారు. అనంతరం పెదపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. విద్యార్థులతో మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెదపాడు తహసీల్దార్ జీ విజయకుమార్ రాజు, ఎంపీడీవో ఎస్‌సూర్యకుమార్, ఏఎస్ఓ ఓ ఆదినారాయణ, వీఆర్వో బెవర కోటేశ్వరరావు, కార్యదర్శి వినోద్‌కుమార్ పాల్గొన్నారు.

మానవత సంస్థ బలోపేతానికి కృషి చేయాలి

భీమడోలు: మానవత స్వచ్ఛంద సేవా సంస్థ బలోపేతానికి సంఘం సభ్యులు కృషి చేయాలని మానవత స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎస్.రామచంద్రారెడ్డి అన్నారు. భీమడోలులోని అమ్మవార్ల ఆలయం వద్ద శనివారం జిల్లాస్థాయి కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షుడు తాడేపల్లి మోహనరావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎస్.రామచంద్రారెడ్డి మాట్లాడుతూ మానవత సంస్థకు రాష్ట్ర వ్యాప్తంగా 13 జిల్లాల్లో 110 మండలాల్లో 70 వేల మంది సభ్యులున్నారని, వాటి సంఖ్యలో లక్షకు పెంచాలన్న లక్ష్యంతో పని చేయాలన్నారు.అనంతరం నూతన ఫ్రీజర్ బాక్సుకు కొనుగోలుకు భీమడోలు కోశాధికారి గుల్ల అప్పారావు తమ తల్లిదండ్రులు గుల్ల అప్పలస్వామి, అచ్చాయమ్మ జ్ఞాపకార్థం వారి కుమార్తె గుల్ల ఆదిలక్ష్మి రూ.50 వేలు, మనవడు గుల్ల భానుప్రకాష్ రూ.25 వేల చెక్కును ఆయన అందజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రతినిధులు అప్పక రాంబాబు, రామిశెట్టి గంగాధరరావు, సాగిరాజు జానకిరామరాజు, కండెపు సూర్యనారాయణ, అలపాటి నాగేశ్వరరావు, .జి.నూకరాజు, అల్లాడ ప్రసాదరావు, జి.రమణశంకర్, పుప్పాల గోపి, పి. సాంబశివరావు, వివిధ మండలాల అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

దళారులకు ధాన్యం విక్రయించి మోసపోవద్దు

భీమడోలు: రైతులు దళారులకు ధాన్యం విక్రయించకుండా ఆర్‌బీకేలకు అందించి గిట్టుబాటు ధరను పొందాలని ఏలూరు ఆర్డీవో ఎస్‌కేఎన్ ఖాజావలి అన్నారు. పూళ్ల పంచాయతీ పరిధిలోని ఎంఎంపురంలో రోడ్లపై ఆరబోసిన ధాన్యాన్ని శనివారం ఆయన పరిశీలించారు. రైతుల నుంచి వివరాలను అడిగి తెలుసుకున్నారు. వాతావరణ హెచ్చరికల నేపథ్యంలో రోడ్లపై ఆరబోసిన ధాన్యాన్ని భద్రపర్చుకుంటున్నామని రైతులు వివరించారు. ఈ సందర్భంగా ఆర్డీవో ఎస్‌కేఎన్ ఖాజావలి మాట్లాడుతూ ధాన్యాన్ని ప్రభుత్వానికి విక్రయించాలని, తద్వారా రైతులకు మద్దతు ధర వస్తుందన్నారు. కమిషన్‌దారులకు ధాన్యాన్ని అమ్మితే రైతులు నష్టపోతారన్నారు. ప్రభుత్వం రైతులకు ధాన్యం రవాణా సౌకర్యం, గోనె సంచులు అందుబాటులో ఉంచిందని తెలిపారు. వాతావరణ హెచ్చరికల నేపథ్యంలో రైతులు తమ ధాన్యాన్ని భద్రపర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు పాల్గొన్నారు.

భీమడోలులో అంగన్‌వాడీ కేంద్రం పరిశీలన

భీమడోలు-1 పాఠశాలకు అనుబంధంగా ఉన్న అంగన్‌వాడీ కేంద్రాన్ని, బీసీ కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రాలను ఆయన పరిశీలించారు. విద్యార్థుల హాజరు, గర్భిణులు, బాలింతలు హాజరు రికార్డులు, రిజిస్టర్లను పరిశీలించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అంగన్‌వాడీ టీచర్ కనకరత్నానికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో ఈదుపల్లి శ్రీనివాసరావు, సచివాలయ ఉద్యోగులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

దోష రహితంగా ఓటర్ల జాబితా ప్రచురణ

భీమడోలు: తుది ఓటర్ల ప్రచురణ జాబితా పారదర్శకంగా ఉండాలని, చనిపోయిన వ్యక్తుల పేర్ల వస్తే బాధ్యులైన బీఎల్వోలపై కఠిన చర్యలు తీసుకుంటామని ఏలూరు ఆర్డీవో ఎస్‌కేఎన్ ఖాజావలి అన్నారు. ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమంలో భాగంగా శనివారం భీమడోలు, పూళ్ల, ఎంఎంపురంలోని పోలింగ్ కేంద్రాలను ఆయన ఆకస్మిక తనిఖీలు చేసారు. ఓటర్ల నమోదు, మార్పులు, సవరణలకు సంబంధించి బీఎల్‌వోల నుంచి వివరాలు అడిగి తెలుసుకుని వారికి సూచలందించారు. జనవరి 5న ప్రచురించే ఓటర్ల జాబితాల్లో ఎటువంటి తప్పులు కనిపించరాదని, అందులకు బాధ్యులైన వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. 18 ఏళ్లు నిండిన యువతీ యువకులు, ఇతర వ్యక్తులకు ఓటు హక్కును కల్పించాలన్నారు. ఈనెల 9వ తేదీలోగా ఓటు హక్కు కోసం, ఇతర సవరణల కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆదివారం బీఎల్వోలు పోలింగ్ కేంద్రాల వద్ద అందుబాటులో ఉండి ఓటు నమోదు, మార్పులు, సవరణలు చేపట్టాలన్నారు. తహసీల్దార్ ఎం.ఇందిరాగాంధీ, ఎంపీడీవో సీహెచ్ పద్మావతి, డిప్యూటీ తహసీల్దార్ షంషూద్దీన్, వీఆర్వోలు వెజ్జు వినయ్‌కుమార్, సాల్మన్‌రాజు పాల్గొన్నారు.

జల సంఘాలు ఏర్పాటు చేయాలి

పెదవేగి: జల్‌జీవన్ మిషన్‌లో మంజూరైన పనులను జల సంఘాలు పూర్తి చేయాలని రాష్ట్ర గ్రామీణాభివృద్ధి పంచాయతీరాజ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బుడితి రాజశేఖర్ అన్నారు. శనివారం పెదవేగి మండల పరిషత్ కార్యాలయంలో మహిళా సంఘాల సభ్యులకు కమ్యూనిటీ కాంట్రాక్టింగ్ విధానంపై జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా ఆయన అవగాహన కల్పించారు. జల్ జీవన్ మిషన్‌లో మంజూరైన పనులను గ్రామ మహిళా సంఘ సభ్యులతో గ్రామ జల సంఘం ఏర్పాటు చేసి చేపట్టాలని నిర్ణయించామన్నారు. పనులు మంజూరైన ప్రతి గ్రామంలో గ్రామ జల సంఘం కమిటీ ఏర్పాటు చేయాలని, ఈ కమిటీలో సదరు పంచాయతీ కార్యదర్శి, ఇంజినీరింగ్ అసిస్టెంట్, 9 మంది స్వయం సహాయక సంఘ సభ్యులు ఉంటారన్నారు. గ్రామ జల సంఘం పేరుతో బ్యాంక్ ఖాతా ప్రారంభిస్తారన్నారు. మండల సమాఖ్య అధ్యక్షురాలు పోతురాజు ఫాతిమా, మండల సమాఖ్య కార్యదర్శి ఇందేటి సువార్త, ఏపీఎం బి.శరత్ బాబు, పెదవేగి మండలం నుంచి జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా 120 మంది మండల సమాఖ్య, గ్రామా సంఘాల ప్రతినిధులు వీఓఏలు పాల్గొన్నారు.

విభిన్న ప్రతిభావంతులకు పరికరాల పంపిణీ

ఉంగుటూరు: సమ్మిళిత విద్యాకార్యక్రమాలతో విభిన్న ప్రతిభావంతులకు ఎంతో మేలు కలుగుతుందని ఎంపీడీవో ప్రేమాన్విత అన్నారు. శనివారం విభిన్న ప్రతిభావంతులకు పరికరాలు పంపిణీ చేశారు. ఎంపీటీసీ సభ్యులు పెనుగొండ బాలకృష్ణ, సందక రాంబాబు ఎంఈవో రాంబాబు, మహిళా నేత జయలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వ్యవసాయ విద్యార్థుల క్షేత్ర పర్యటన

పెదవేగి : గ్రామ వ్యవస్థ పనితీరు, వ్యవసాయ విధి విధానాలు తదితర వాటిపై వ్యవసాయ శాఖ విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని ఏరువాక కేంద్రం సమన్వయకర్త డాక్టర్ సుజాత తెలిపారు. శనివారం పెదవేగి మండలం విజయరాయి సొసైటీలో వ్యవసాయ శాఖ విద్యార్థులు ప్రదర్శించిన గ్రామ నమూనా పటాన్ని శాస్త్రవేత్తలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని మార్కాపురం వ్యవసాయ కళాశాల విద్యార్థులు గ్రామీణ అవగాహన, పని అనుభవం కార్యక్రమంలో భాగంగా విజయరాయిలో 40 రోజులపాటు క్షేత్ర స్థాయిలో పర్యటించి పరిశీలించిన అంశాలను చదివే కళాశాలకు నివేదిక అందజేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెదవేగి మండలం ఏవో ప్రియాంక, శాస్త్రవేత్తలు పని కుమార్, నాగేంద్రబాబు విద్యార్థులు మహమ్మద్ కాజా, పురుషోత్తం, మణికంఠ, రైతులు పాల్గొన్నారు.

ఓట్ల నమోదుకు స్పెషల్ డ్రైవ్

దెందులూరు: అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ వలంటీరు, గ్రామ సచివాలయం, బీఎల్వోలు, వీఆర్వోలు, తహసీల్దార్ కార్యాలయాల నుంచి ఓటు హక్కు నమోదు చేసుకుని పొందాలని ఈఆర్వో, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సత్యనారాయణ, దెందులూరు మండల ప్రత్యేకాధికారి ఎస్.కృపావరం, దెందులూరు తహసీల్దార్ ఎన్వీ నాంచారయ్య అన్నారు. శనివారం భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు గ్రామగ్రామాన ఓట్లు నమోదు, మృతుల తొలగింపుపై రెండు రోజులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈఆర్వో, స్పెషల్ ఆఫీసర్, తహసీల్దార్లు వివిధ గ్రామాల్లో బీఎల్ఓల విధి నిర్వహణను తనిఖీ చేశారు. ఆదివారం సాయంత్రం రెండు రోజుల చేరికలు, తొలగింపు, ఇతర అంశాల వివరాలు నివేదికను జిల్లా కలెక్టర్‌కు పంపుతామని దెందులూరు తహసీల్దార్ ఎన్వీ నాంచారయ్య తెలిపారు.

ముంగర కృతజ్ఞతలు

దెందులూరు: రాష్ట్ర వడ్డీ కార్పొరేషన్ చైర్మన్‌గా ముంగర సంజీవ్‌కుమార్‌ను ప్రభుత్వం నియమించింది. ఈ సందర్భంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి, పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఏలూరు ఎమ్మెల్యే ఆళ్ళనాని, ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్‌కు సంజీవ్‌కుమార్ శనివారం కృతజ్ఞతలు తెలిపారు. కొల్లేరు, దెందులూరు నియోజకవర్గ ప్రజలకు, వైఎస్సార్ సీపీ పార్టీకి రుణపడి ఉంటానని సంజీవ్ కుమార్ అన్నారు.

ట్రాక్టర్ చక్రం కిందపడి డ్రైవర్‌కు తీవ్ర గాయాలు

పెదవేగి : ట్రాక్టర్ చక్రాల కిందపడి డ్రైవర్ తీవ్రగాయాలపాలైన ఘటన శనివారం రాత్రి పెదవేగిలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పెదవేగి శివాలయం సమీపంలో అదే గ్రామానికి చెందిన రామశెట్టి రాజు ట్రాక్టర్ నడుపుతూ రాయిని తప్పించబోయి అదుపుతప్పి అదే వాహనం చక్రాల కింద పడ్డాడు. ఈ ప్రమాదంలో రాజు శరీరంపై నుంచి తల వరకూ ట్రాక్టర్ దూసుకెళ్లడంతో తీవ్ర రక్తస్రావంతో కొట్టుమిట్టాడుతుండగా స్థానికులు గుర్తించి హుటాహుటిన ఏలూరు జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రాజుకు భార్య, కుమార్తె,కుమారుడు ఉన్నట్లు సమాచారం.

పండుగలు సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక

దెందులూరు: పండుగలు సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని సినీగేయ రచయిత అనంత శ్రీరామ్ అన్నారు. శనివారం సానిగూడెంలో దెందులూరు, ఏలూరు నియోజకవర్గాల భారతీయ జనతాపార్టీ కుటుంబ సభ్యుల వనసమారాధన ఏలూరు పార్లమెంటరీ ఇన్‌ఛార్జి గారపాటి సీతారామాంజనేయ చౌదరి ఆధ్వర్యంలో నిర్వహించారు. తొలుత సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ సంఘటన మంత్రి మధుకర్‌జీ, రాష్ట్ర నాయకులు భూపతిరాజు శ్రీనివాసరాజు వర్మ, జిల్లా అధ్యక్షుడు చౌటపల్లి రుద్రమకిషోర్, దెందులూరు నియోజకవర్గ కన్వీనర్ గుమ్మడి చైతన్య కృష్ణ, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోడూరి లక్ష్మీనారాయణ, బీజేపీ అధ్యక్షుడు ఎం.బుజ్జిగోపాల్, సీనియర్ నాయకులు నాగం శివ, రెండు నియోజకవర్గాల మహిళలు పాల్గొన్నారు.

పేదలకు ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యం

భీమడోలు: పేద ప్రజలకు ఆర్థిక భరోసా కల్పించడమే వైఎస్సార్ పింఛన్ కానుక లక్ష్యమని భీమడోలు మండల సర్పంచుల ఛాంబర్ అధ్యక్షురాలు పాము సునీతామాన్‌సింగ్ అన్నారు. భీమడోలు సచివాలయం-1 పరిధిలోని రైల్వేగేటు వద్ద ఇటీవల కిడ్నీ మార్పిడి చేసుకున్న అన్నదాసు రాంబాబుకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ద్వారా కొత్తగా రూ.5వేల పింఛన్ మంజూరైంది. ఈ నగదును శనివారం ఆతని ఇంటికి వెళ్లి పింఛన్ నగదును అందించారు. భీమడోలు పంచాయతీలో దీర్ఘకాలిక రోగులు సుమారు 25 మందికి కొత్తగా ప్రభుత్వం పింఛన్లు అందిస్తున్నట్టు తెలిపారు. గ్రామ పంచాయతీ పరిధిలో 1,800 మందికి పింఛన్లు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఇనపాల సాయి, మండల ప్రధాన కార్యదర్శి రామకుర్తి నాగేశ్వరరావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు మద్దాల అప్పారావు, వెల్ఫేర్ అసిస్టెంట్ స్వరూప్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శివాలయంలో భక్తిశ్రద్ధలతో కార్తీక పూజలు

పెదవేగి : కార్తీక మాసం సందర్భంగా పెదవేగిలో పురాతన శివాలయం పార్వతిపరమేశ్వర ఆలయంలో వైఎస్సార్ సీపీ జిల్లా అధికార ప్రతినిధి, ఏపీ ఆయిల్ ఫెడ్ రైతు కమిటీ మాజీ చైర్మన్ కొఠారు రామచంద్రరావు, రాణమ్మ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా శనివారం ఆలయానికి విచ్చేసిన కొఠారు దంపతులకు శివాలయ చైర్మన్ తాతా రాంబాబు, ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయ అర్చకులు తిప్పాబట్ల సుబ్రహ్మణ్యేశ్వరశర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెదవేగి సొసైటీ అధ్యక్షుడు పెనుమాక వెంకట సుబ్బారావు, మాజీ సర్పంచ్ తాతా సత్యనారాయణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.